# ముఖ్యమంత్రి కార్యాలయం

# తెలంగాణ ప్రభుత్వం

పత్రికాప్రకటన-1 ఫిబ్రవరి 06,2015

తెలంగాణ లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ స్టేట్ డ్రింకింగ్ వాటర్ గ్రిడ్, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి మొదటి దశ పనుల నిమిత్తము నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పరిపాలన అనుమతి ఇస్తూ సంభందిత ఫైళ్ల పై ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సంతకము చేశారు.

వాటర్ గ్రిడ్ పథకంలో మొత్తం 9 జిల్లాల్లో 26 సెగ్మెంట్ లకు సంబంధించి చేపట్టాల్సిన పనులపై అధికారులు నివేదికను ప్రభుత్వమునకు సమర్పించారు. ఇందులో భాగంగా మొదటి విడత 14సెగ్మెంట్లలో పనులు ప్రారంభించేందుకు రూ.1518.52కోట్ల మేర పరిపాలన అనుమతులు మంజూరు చేశారు. ఈ నిధులతో ఇంటేక్ వెల్స్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్స్, రా వాటర్ పంపింగ్ మెయిన్, హైటెన్షన్ పవర్ సప్లయ్ పనులు నిర్వహిస్తారు. వాటర్ గ్రిడ్ పనుల కోసం నీటి పారుదల శాఖ కృష్ణా, గోదావరి బేసిన్లలో 39.272 టిఎంసి ల నీటిని వాటర్ గ్రిడ్ నిర్వహణ కోసం కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నది. నీటి పారుదల శాఖ ప్రాజెక్టుల్లో 10% శాతం నీటిని మంచినీటికి కేటాయించాలనే ప్రభుత్వ విధానానికి అనుసరించి ఈ నిర్ణయం జరిగింది.

పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించి మొదటి దశ పనులు చేయడానికి రూ.14,350 కోట్ల మేర పరిపాలన అనుమతులు ఇస్తూ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నిర్ణయం తీసుకున్నారు.

జూరాల రిజర్వాయర్ నుండి కోయిల్ కొండ వరకు 70 టిఎంసిల నీటిని ఎత్తిపోయడానికి మొదటి దశ పనులు చేపడతారు. ఈ పనులకు సంబంధించిన పూర్తి

సర్వే నిర్వహించి, సవివరమైన పథక నివేదిక సమర్పించిన అధికారులు ప్రతిపాదించిన మేరకు ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా 3 జిల్లాల్లో 10 లక్షల ఎకరాలను సాగులోకి తేవడంతో పాటు చాలా ప్రాంతాలకు మంచినీరు కూడా అందిస్తారు.

**(సిపిఆర్ఓ టు సియం)**

## ముఖ్యమంత్రి కార్యాలయం

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికాప్రకటన-2 ఫిబ్రవరి 06,2015

మజ్లిస్ పార్టీ నేత కార్వాన్ మాజీ ఎమ్మెల్యే అఫ్సర్ ఖాన్ మృతి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ప్రగాడ సంతాపం తెలిపారు.

(సిపిఆర్ఓ టు సియం)